Deccan Chronicle.

# Ancient India was land of scientists: Kishan


## Science festival Vigyan Sarvatra Pujyate Week organised at NIN

NARENDRA PULLOOR | DC
HYDERABAD, FEB. 26

Union minister for culture, tourism and development of the north-eastern region G. Kishan Reddy said learning of science and new inventions were never-ending processes because of the changing needs with the time. "Development of a nation is directly linked to the advances it makes in the area of science and technology. Therefore, it is necessary to create awareness of the importance of science and its applications among all the sections in general and school and college in particular," he said.

He was speaking at the week-long science festival 'Vigyan Sarvatra Pujyate Week' organised as part of Azadi ka Amrit Mahotsav programme, held at the National Institute of Nutrition (NIN) in Hyderabad on Saturday. A host of premier scientific institutes like DRDO, ISRO, DST, DBT, DSIR, MOES and organisations like Vigyan Bharati and Jan Vigyan Vedika participated in the event and put up their exhibits. Recalling the contribution of our ancient scientists and calling for self-reliance in science, Kishan Reddy said, "Ancient India was a land of not only sages and seers but also a land of scholars and scientists. India was actively contributing to the field of science and technology centuries ago, long before modern laboratories were set up. Many theories and techniques discovered by the ancient Indians have created and strengthened the fundamentals of modern science and technology."

The minister contrasted Western and Indian philosophies with respect to science and faith systems. "While Western faiths and science were at odds with each other, Indian faith systems and Indian science fused together and worked in consonance since time immemorial," the minister added.



Union Minister G. Kishan Reddy participates in the science week festival organised by ICMR-NIN in Tarnaka on Saturday. — S. SURENDER REDDY

# Learn about the sacrifices of freedom fighters: Gov.

DC CORRESPONDENT
HYDERABAD, FEB. 26

Governor Dr Tamilisai Soundararajan visited the photo exhibition on Telugu freedom fighters as part of the 'Azadi Ka Amrit Mahotsav' celebrations on Saturday, and called on youngsters to learn about the sacrifices of unsung freedom fighters.

Speaking on the occasion, Dr Soundararajan said, "Such efforts give us an opportunity to recall the sacrifices of our forefathers during the freedom struggle and motivates us to dedicate ourselves to serve the country."

'Azadi ka Amrit Mahotsav' is an initiative of the Centre to celebrate 75 years of independence. It is being observed through outreach activities such as week-long exhibitions, painting competitions for school children on the topic of freedom struggle and cycle rallies, among others, hosted by the regional outreach bureau (ROB), Hyderabad, of the ministry of information and broadcasting at the regional passport office in the city.

Regional passport officer (RPO) Dasari Balaiah, director of the regional outreach bureau Shruti Patil and other senior officials participated in the event.

# మేధోసంపత్తి శక్తిని ప్రపంచానికి చాటాలి

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**దిశ, తెలంగాణ బ్యూరో/సికింద్రాబాద్:** దేశ యువత మేధో సంపత్తి శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భవిష్యత్ అంతా సైన్స్ దేనని, ఇప్పటికే స్టార్టప్ ల ఏర్పాటులో భారతదేశం రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. జాతీయ సైన్స్ వారోత్సవాల్లో భాగంగా తార్నాకలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ లో శనివారం 'ఫెస్టివల్ ఆఫ్ స్కోప్ (సైన్స్ కమ్యూనికేషన్ పాపులరైజేషన్ అండ్ ఇట్స్ ఎక్స్ టెన్షన్) ఫర్ ఆల్' పేరుతో వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున శాస్త్రవేత్తలకు ప్రోత్సాహం అందించినట్లు తెలిపారు. కరోనా వ్యాక్సిన్ తయారీ పరిశ్రమలను ప్రధాని మోడీ నేరుగా పరిశీలించారని పేర్కొన్నారు. రక్షణ శాఖకు అవసరమైన ఎక్విప్ మెంట్ కూడా మన దేశంలోనే తయారు చేసుకుంటున్నామని వెల్లడించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా ప్రతి రంగాన్ని సమీక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. శాస్త్ర, సాంకేతిక రంగాలతో పాటు పారిశ్రామికంగా మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. హేమలత, ఎన్ఎస్ఐఎన్ శాస్త్రవేత్త డాక్టర్ జి. భాను ప్రకాశ్ రెడ్డి , కన్వీనర్ డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

### ఉక్రెయిన్ లో నుంచి క్షేమంగా తీసుకొస్తాం

ఉక్రెయిన్‌లో భారతవిద్యార్థులుధైర్యంగా ఉండాలని, వారిని క్షేమంగా దేశానికి తీసుకొస్తామని కిషన్ రెడ్డి భరోసా కల్పించారు. ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అన్నింటికీ యుద్ధమే పరిష్కారం కాదని, చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. భారతీయుల తరలింపులో ప్లాన్ ఏ, బీ, సీలను అమలు చేస్తున్నామన్నారు. విద్యార్థులు ఉన్న యూనివర్సిటీలు, హాస్టళ్లను గుర్తిస్తున్నామని పేర్కొన్నారు.

## జనరల్ NEWS



ఎన్ఐఎన్ సైన్స్ వారోత్సవాల్లో కిషన్‌రెడ్డి

# రష్యా, ఉక్రెయిన్ మనకు మిత్ర దేశాలు

### ఉక్రెయిన్‌లోని మన స్టూడెంట్లందరినీ తీసుకొస్తాం: కిషన్ రెడ్డి

- 4 వేల మందిని తరలించాం.. ఇంకా 19 వేల మంది ఉన్నరు
- ఢిల్లీ, రుమేనియాలో కమాండ్ కంట్రోల్ సెంటర్లను పెట్టామని కేంద్ర మంత్రి వెల్లడి

**సికింద్రాబాద్, వెలుగు:** రష్యా, ఉక్రెయిన్ మనకు మిత్ర దేశాలని, ఆ రెండు దేశాల సమస్యను చర్చల ద్వారానే పరిష్కరించుకోవాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మన దేశానికి శత్రువులు ఎవరూ లేరని, ఒక్క పాకిస్తాన్ మాత్రమేనని అన్నారు. మంగళవారం తార్నాకలోని నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్)లో సైన్స్ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఫెస్టివల్ ఆఫ్ స్కోప్ (సైన్స్ కమ్యూనికేషన్ పాపులరైజేషన్ అండ్ ఇట్స్ ఎక్స్‌టెన్షన్) ఫర్ ఆల్ పేరుతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం నిర్వహించిన కార్యక్రమానికి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మన దేశానికి చెందిన 23 వేల మంది స్టూడెంట్లు ఉక్రెయిన్‌లో చదువుతున్నారని తెలిపారు. అక్కడి యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటివరకు 4 వేల మంది స్టూడెంట్లను మన దేశానికి తరలించామని చెప్పారు. ఇంకా 19 వేల మంది వరకు ఉన్నారని, వారిని కూడా తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వారిని ఇక్కడకు తరలించేందుకు అవసరమైన ఖర్చులను మన దేశ ప్రభుత్వమే భరిస్తుందన్నారు. మన స్టూడెంట్లను క్షేమంగా తరలించేందుకు ఇప్పటికే రష్యాతో మాట్లాడామని చెప్పారు. మన స్టూడెంట్లు ఇండియా జెండా లేదా స్టిక్కర్, ప్రింట్ ఏదో ఒకటి అక్కడి వారికి చూపించాలని సూచించారు. స్టూడెంట్లను తరలించేందుకు ప్లాన్ 1, ప్లాన్ 2, ప్లాన్ 3 అమలు చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీ, రుమేనియాలో కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు.

**సైన్స్ అండ్ టెక్నాలజీలో ముందున్నాం..**

అంతకు ముందు ఎన్ఐఎన్ సదస్సులో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. పారిశ్రామికంగా ఎంతో ప్రగతిని సాధించామని చెప్పారు. గతంలో మాస్కులతో సహా వైద్య రంగంలో ఎన్నో వస్తువులను దిగుమతి చేసుకునేవాళ్లమని, ప్రస్తుతం వాటిని ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నామని వివరించారు. రక్షణ రంగంలో ఏటా దాదాపు రూ. 2 లక్షల కోట్ల విలువైన వస్తువులను కొనుగోలు చేసే దశ నుంచి, వాటిని ఇక్కడే ఉత్పత్తి చేసుకునే స్థాయికి ఎదిగామన్నారు . ఇండియాలో ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తలు పుట్టారని, వారు దేశానికి ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. భవిష్యత్‌లో స్టూడెంట్లను శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 75 కేంద్రాల్లో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని చెప్పారు. హిందీ, ఇంగ్లీష్‌తో పాటు ప్రాంతీయ భాషల్లో సైతం కార్యక్రమాలను రూపొందించామన్నారు. దేశంలోని ప్రముఖ పరిశోధనా సంస్థలైన డీఎస్, డీబీటీ, సీఎస్ఆర్, ఎంఓఈఎస్, డీఓఎస్, ఇస్రో, డీఏఈ, ఐసీఎంఆర్, డీఆర్డీవో, ఏఐసీటీఈ, ఇగ్నో తదితర సంస్థలతో కలిసి ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. హేమలత, ఎన్ఎస్ఐఎన్ శాస్త్రవేత్త డాక్టర్ జి.భాను ప్రకాశ్‌రెడ్డి, కన్వీనర్ డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# 'శాస్త్ర విజ్ఞానం సర్వత్రా శ్లాఘనీయం' సందర్శన



**నవతెలంగాణ-ధూల్ పేట్**

ప్రభుత్వ సిటీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం నిర్వహించిన క్షేత్ర పర్యటనలో భాగంగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్)లో ఏర్పాటు చేసిన 'శాస్త్ర విజ్ఞానం సర్వత్రా శ్లాఘనీయం' కార్యక్రమాన్ని అచార్యులు, 60 మంది రసాయన శాస్త్ర విద్యార్థులు సందర్శించారు. వివిధ జాతీయ స్థాయి శాస్త్రీయ సంస్థలు ఎన్ఐఎన్, డీఆర్డీఓ, బీఎల్ఎంఆర్, సీఐఎస్ఆర్ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించిన విద్యార్థులు సముద్రశాస్త్ర విజ్ఞానం, డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్, న్యూక్లియార్ ఎనర్జీ, ఆర్టీపీసీఆర్ పరీక్ష విధానం, దేశీయంగా అభివృద్ధి పరిచిన మిస్సైల్స్ రాకెట్స్, రాడార్స్ మొదలైన అంశాల గురించి వివరంగా తెలుసుకోవటమే కాక, ఎన్ఐఎన్ శాస్త్రవేత్తలు రాజేంద్ర రావు, భాను ప్రకాశ్ రెడ్డితో సంభాషించారు. డాక్టర్ విప్లవ దత్ శుక్లా, డాక్టర్ యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన క్షేత్ర పర్యటనలో విద్యార్థుల వెంట డాక్టర్ దయానంద్, వి.వసంత, బిసి అనిల్, డాక్టర్ నాగరాజు ఉన్నారు.




తార్నాకలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌లో సైన్స్ వారోత్సవాలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. 'ఆజాదీ కా అమృత్ మహోత్సవ్'లో భాగంగా 'ఫెస్టివల్ ఆఫ్ స్కోప్ ఫర్ ఆల్' పేరుతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో మన దేశం మున్ముందుకు వెళ్తూ, ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.హేమలత, వేడుకల కార్య నిర్వాహక కార్యదర్శి, ఎన్ఐఎన్ శాస్త్రవేత్త డాక్టర్ జి.భానుప్రకాశ్‌రెడ్డి, కన్వీనర్ డాక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంపై మరింత అవగాహన కల్పించాలి

● సైంటిస్టులకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సూచన

● ఆజాదీ కా అమృత్ సందర్భంగా ప్రతి రంగంపై ప్రత్యేకదృష్టి

**హైదరాబాద్ (తార్నాక), ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:** యువత మేధస్సుతో ప్రపంచానికి చాటి చెప్పేందుకు కృషి చేయాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. జాతీయ సైన్స్ వారోత్సవాల్లో భాగంగా తార్నాకలోని (ఎన్ఐఎన్) నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో ప్రతిరంగంపై సమీక్ష చేసు కుంటున్నామని వెల్లడించారు.

పోషకాహారంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు సైంటిస్టులు కృషి చేయాలని సూచించారు. రోబోయే రోజుల్లో భవిష్యత్ అంతా



ఎన్ఐఎన్‌లో ల్యాబ్‌లోని మైక్రోస్కోప్ ద్వారా పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, చిత్రంలో డైరెక్టర్ హేమలత

సైన్స్ దేనన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో మన దేశం పాత్ర ఎంతో కీలకమైం దన్నారు. ప్రాచీన భారతదేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీకి బలమైన పునాదులు ఉండేవన్నారు. ఈ రంగంలో ఇండియా పాత్ర ముఖ్యమైందని చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ కరోనా వ్యాక్సిన్ తయారీ పరిశ్రమలను నేరుగా పరిశీలించారని గుర్తు చేశారు. స్టార్టప్ కంపెనీల్లో మన దేశం రెండో స్థానంలో ఉందన్నారు. నేడు రక్షణ శాఖకు అవసరమైన పరికరాలను మనమే తయారుచేసుకునే స్థాయికి ఎదిగా మన్నారు. మన నగరాన్ని సైన్స్‌సిటీగా ప్రకటించామని మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొ న్నారు. సైన్స్ సిటీ కోసం 25 ఎకరాల స్థలం కావాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు లెటర్ రాశామని ఆయన నుంచి ఇప్పటివరకు ఎలాంటి సమాధానం రాలేదని చెప్పారు.


తెలంగాణ ప్రభుత్వం
నగర పాలక సంస్థ కార్యాలయము, మీర్‌పేట్, రంగారెడ్డి జిల్లా.
రెం.నెం.ఎమ్.ఎమ్.సి./264/2021-22 ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు తేది:19.02.2022
మీర్‌పేట్ నగరపాలక సంస్థ యందు సాధారణ నిధులు, ఎస్.సి.గ్రాంట్స్ మరియు పట్టణ ప్రగతి నిధుల నుండి ఈ క్రింద తెలిపిన ఇ-ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫామ్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి. 1) పనుల సంఖ్య: (20). 2. పనుల విలువ: రూ.250.90 లక్షలు. 3) బిడ్ల డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది 26.02.2022 సా.05.00గం.లకు మరియు 28.02.2022 సా.05.00 గం.లకు. 4) బిడ్ల డౌన్‌లోడింగ్ సమర్పించుటకు చివరి తేది: 02.03.2022 మ.12.00 గం.లకు. మరియు 08.03.2022 మ.02.00 గం.లకు. 5) ప్రైస్ బిడ్ తెరుచు తేది: 02.03.2022 మ.12.01గం.లకు. మరియు 08.03.2022 మ.02.01 గం.లకు. మిగతా వివరములకు https://tender.telangana.gov.in చూడగలరు. లేదా కార్యాలయ పనివేళల యందు ఫోన్ నం.9652520634, 7331189484నకు సంప్రదించగలరు.
DIPR.No.21943-PP/CL/Advt/1/2021-22 తేది: 26.02.2022 సం/-.కమిషనర్, నగరపాలక సంస్థ, మీర్‌పేట్.

తెలంగాణ ప్రభుత్వం
శంషాబాద్ మునిసిపాలిటీ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా
Lr.No.E1/38/SHBD/2021 ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు ప్రకటన తేది: 25.02.2022
డ్రైన్ పార్క్ అభివృద్ధి కొరకు రిజిస్టర్ కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి. 28.02.2022 ఉ.11.00 గం.వరకు, కమిషనర్, శంషాబాద్ మునిసిపాలిటీ వారిచే టెండరు స్వీకరించబడును మరియు ఇవి అదే రోజు కమిషనర్, శంషాబాద్ మునిసిపాలిటీ వారిచే టెండరు దారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో ఉ.11.15 గం.లకు తెరువబడును. (1) టెండరు డాక్యుమెంటు డౌన్‌లోడ్ తేది: 25.02.2022 ఉ.11.00 గం. (2) ఇ-ప్రొక్యూర్‌మెంటుపై టెండర్ల దాఖలు: 28.02.2022 ఉ.11.00 గం. (3) టెండర్లు తెరచుటకు: 28.02.2022 ఉ.11.15 గం. తదుపరి వివరములకై ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు ప్లాట్‌ఫారం అనగా https://tender.telangana.gov.in ను చూడగలరు. లేదా శంషాబాద్ మునిసిపాలిటీ కార్యాలయంలో సంప్రదించగలరు. కాంటాక్ట్: 7337323577/ 9849907778.
సం/-. కమిషనర్, శంషాబాద్ మునిసిపాలిటీ.
DIPR.No.21919-PP/CL/Advt/1/2021-22 తేది: 26.02.2022


# శాస్త్రవేత్తల కృషితోనే కరోనాపై విజయం

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**

తార్నాక (హైదరాబాద్): మన శాస్త్రవేత్తలు కనుగొన్న వ్యాక్సిన్ కారణంగానే కరోనాపై భారత్ విజయం సాధించగలిగిందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ విషయంలో శాస్త్ర వేత్తల కృషి ఎంతో గొప్పదని, అధికారులు, ప్రజల సహకారం కూడా దీనికి తోడైందని పేర్కొన్నారు. తార్నాకలోని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్)లో 75 ఏళ్ల స్వాతంత్ర్య వేడుకలు, ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న సైన్స్ వారోత్సవాల కార్యక్రమంలో శనివారం కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా



సైన్స్ ప్రదర్శనలో క్షిపణులను పరిశీలిస్తున్న కిషన్‌రెడ్డి

మాట్లాడుతూ భారత్ తయారు చేసిన కోవిడ్ వ్యాక్సిన్ కోసం 150 దేశాలు ఎదురు చూస్తున్నాయని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దేశంలో 170 కోట్ల డోసుల వ్యాక్సిన్‌ను ఉచితంగా పంపిణీ చేసినట్లు వివరించారు. కరోనా కాలంలో దేశంలో పదివేల స్టార్టప్ కంపెనీలు ప్రారంభమైనట్లు తెలిపారు. శాస్త్రజ్ఞులు, మేధావుల కృషివల్ల నేడు మనదేశం వ్యాక్సిన్, పీపీఈ కిట్లను ఎగుమతి చేయగలుగుతోందన్నారు. కాగా, ఉక్రెయిన్‌లో ఉన్న భారతీయులందరినీ సురక్షితంగా మన దేశానికి తీసుకొచ్చేందుకు ప్రధాని మోదీ అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ హేమలత మాట్లాడుతూ.. దేశంలో పోషకాహార లోపాలను అధిగమించేందుకు ఎన్ఐఎన్ చేస్తున్న పరిశోధనలను వివరించారు. తర్వాత కిషన్ రెడ్డి ఎన్ఐఎన్‌లో సైన్స్ ప్రదర్శనను తిలకించారు.

Published and Printed by V. Murali, on behalf of Jagati Publications Limited. Published at Jagati Publications Limited. Survey No 300/E. Timmapur Village&Mand

# సైన్స్ వారోత్సవ వేడుకలను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




సైన్స్ సదస్సులో మాట్లాడుతున్న కిషన్ రెడ్డి

తార్నాక ఫిబ్రవరి 26 (ప్రభ న్యూస్) : శాస్త్ర సాంకేతిక రంగాల్లో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. పారిశ్రామికంగా ఎంతో ముందుకు పోయిందని చెప్పారు. గతంలో మాస్కులతో సహా వైద్యరంగంలో ఎన్నో వస్తువులను దిగుమతి చేసుకునేవారమని, కానీ ప్రస్తుతం వాటిని ఎగుమతి చేసుకునే స్థాయికి చేరుకున్నామని వివరించారు. రక్షణ రంగంలో ప్రతీఏటా దాదాపు రూ. 2లక్షల కోట్ల విలువైన వివిధ వస్తువులను కొనుగోలు చేసే దశ నుంచి, వాటిని మన దేశంలోనే ఉత్పత్తి చేసుకునే దశకు ఎదిగామని పేర్కొన్నారు. తార్నాకలోని నేషనల్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ న్యూట్రిషన్ (ఎన్ఐఎన్)లో సైన్స్ వారోత్సవ వేడుకల ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. 75ఏళ్ల స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా నిర్వహిస్తున్న ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఫెస్టివల్ ఆఫ్ స్కోప్(సైన్స్ కమ్యూని కేషన్ పాపులరైజేషన్ అండ్ ఇట్స్ ఎక్స్టెన్షన్ ఫర్‌ఆల్ పేరుతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకల్లో భాగంగా శనివారం నిర్వహించిన కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా కిషన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. మనదేశంలో ఇప్పటి వరకు ఎంతో మంది పేరున్న గొప్ప శాస్త్రవేత్తలు జన్మించి, తమ సేవలతో దేశానికి ఎన్నో సేవలు చేశారని గుర్తుచేశా రు. వారిలో కొంత మంది పేర్లు మాత్ర మే ప్రజలకు తెలుసని, అందరి పేర్లను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో విద్యార్థులను శాస్త్రవేత్తలు సాంకేతిక నిపుణులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 75 కేంద్రాలలో ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. హిందీ, ఇంగ్లీష్‌తో పాటు ప్రాంతీయ భాషల్లో సైతం కార్యక్రమాలను రూపొందిం చామన్నారు. దేశంలోని ప్రముఖ పరిశోధనా సంస్థలైన డీఎస్, డీబీటీ, సీఎస్ఐఆర్, ఎంవోఈ ఎస్, డీవోఎస్, ఇస్రో, డీఏఈ, ఐసీఎం ఆర్, డీఆర్డీవో, ఏఐసీటీఈ, ఇగ్నో. ఇస్రో తదితర సంస్థల తో కలిసి ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్ ఎస్ఐఎన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. హేమలత, వేడుకల కార్య నిర్వాహ క కార్యదర్శి, ఎన్ఎస్ఐఎన్ శాస్త్రవేత్త డాక్టర్ జి. భాను ప్రకాశ్‌రెడ్డి, కన్వీనర్ డాక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు.

## సైన్సు సిటీకి భూమి ఇవ్వకుంటే

# ప్రత్యామ్నాయం ఆలోచిస్తాం

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- ఇప్పటికే సీఎం కేసీఆర్‌కు రెండు లేఖలు రాసినట్లు వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి. వేదికపై ఎన్ఐఎన్ డైరెక్టర్ హేమలత, ఎన్ఐఎన్ శాస్త్రవేత్తలు భానుప్రకాశ్‌రెడ్డి, లక్ష్మయ్య, బాబు

ఈనాడు డిజిటల్-హైదరాబాద్: తెలంగాణకు సైన్సు సిటీ మంజూరు చేశామని, హైదరాబాద్‌లో 25 ఎకరాలు కేటాయిస్తే వెంటనే ఏర్పాటుచేస్తామని సీఎం కేసీఆర్‌కు రెండు లేఖలు రాశానని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఇవ్వకుంటే ప్రత్యామ్నాయంగా ఏంచేయాలనే విషయమై ఆలోచిస్తున్నామన్నారు. సైన్సు సిటీ ప్రాజెక్టు యూనిట్లు వరంగల్, ఏపీలోని రాజమహేంద్రవరంలో ఉంటాయని వివరించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో జాతీయ పోషకాహార సంస్థ(ఎన్ఐఎన్) నిర్వహిస్తున్న జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలో కిషన్‌రెడ్డి శనివారం ప్రసంగించారు. దేశాభివృద్ధి శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంపైనే ఆధారపడి ఉందన్నారు. కరోనా వచ్చినప్పుడు ఎన్95 మాస్కులు, పీపీఈ కిట్లు, ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నామని, ఇప్పుడు కరోనా టీకాను 150 దేశాలకు ఎగుమతి చేస్తున్నామని వివరించారు. రక్షణరంగం ఉత్పత్తుల్ని స్వయంగా తయారుచేసుకుంటున్నామని తెలిపారు. యువకులు శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించుకుని దేశాన్ని ఉన్నత స్థాయిలో నెలబెట్టేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అప్పుడే అమృతోత్సవాలకు సార్థకత చేకూరుతుందన్నారు. అనంతరం ఐసీఎంఆర్-ఎన్ఐఎన్ డైరెక్టర్ హేమలత, జాతీయ వైజ్ఞానిక ప్రదర్శన కార్యనిర్వాహక కార్యదర్శి జి.భానుప్రకాశ్‌రెడ్డి మాట్లాడారు.

### ఉక్రెయిన్‌లో ఉన్న విద్యార్థులందర్నీ తీసుకొస్తాం

ఉక్రెయిన్‌లోని భారతీయ విద్యార్థులందర్నీ స్వదేశానికి రప్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కేంద్ర పర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. దాదాపు 19 వేల మంది విద్యార్థులు అక్కడున్నట్లు సమాచారం అందినట్లు చెప్పారు. బస్సులు, కార్లు సహా ఏ వాహనంలో ఉక్రెయిన్ సరిహద్దులకు వెళ్లినా భారత జాతీయ జెండాలు తప్పనిసరిగా ప్రదర్శించాలనే సందేశాన్ని ఇప్పటికే వారికి పంపించినట్లు చెప్పారు. భారత జెండాలు ప్రదర్శించిన వారికి ఎలాంటి హాని తలపెట్టకుండా రష్యాతో ఒప్పందం చేసుకున్నామని వివరించారు. శనివారం ఆయన హైదరాబాద్‌లో విలేకర్లతో మాట్లాడారు. “దిల్లీ, ఉక్రెయిన్‌తోపాటు సరిహద్దు దేశమైన రుమేనియాలో టాస్క్‌ఫోర్స్, కమాండ్ కంట్రోల్ కేంద్రాలు ఏర్పాటుచేశాం. ఉక్రెయిన్ పొరుగు దేశాల సహకారం తీసుకుంటున్నాం. విదేశాంగ శాఖ అధికారుల్ని ఉక్రెయిన్ చుట్టుపక్కల దేశాలకు పంపించాం. అక్కణ్నుంచి అందర్నీ ఉచితంగా దేశానికి తీసుకొచ్చే ప్రయత్నం కొనసాగుతోంది’’ అని వెల్లడించారు. ఉక్రెయిన్ నుంచి చిట్ట చివరి విద్యార్థిని తీసుకువచ్చే వరకు తమ మిషన్ ఆగదని స్పష్టం చేశారు.